ఖిల్లాలో హోం ఓటింగ్

ఖిల్లాఘణపురం, నవంబర్ 21: మండలంలోని ఆయా గ్రామాల్లో నడవలేని వృద్ధులు, వికలాంగులు తదితర వారు తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రానికి రాలేని వారి కోసం కేంద్ర ఎన్నికల సంఘం హోం ఓటింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. అందులో భాగంగా ఖిల్లాఘణపురంలో 170 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 59 మందికి మాత్రమే హోమ్ ఓటింగ్‌కు అవకాశం కల్పించింది. అందులో భాగంగా మంగళవారం మండలంలోని సోలీపూర్, ఉప్పర్‌పల్లి, మానాజీ పేట, దొంటికుంటతండా, మల్కాపూర్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాలతో ప్రత్యేక అధికారులు గ్రామాలకు వెళ్లి హోం ఓటింగ్ వేయించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. మొదటిరోజు మంగళవారం 29 మంది ఓటుహక్కును వినియోగించుకోవాల్సి ఉండగా 5గంటలలోగా సమయం ఉండడం వల్ల కేవలం 18మందితో ఓటు వేయించుకోవడం జరిగిందని, బుధవారం హోం ఓటింగ్ పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ గణేశ్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల చట్టాలపై అవగాహన

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న సురేందర్

వనపర్తి టౌన్, నవంబర్ 21: జిల్లా కేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్ పాఠశాలలో మంగళవారం బాలల హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి సురేందర్ హాజరై మాట్లాడుతూ.. 18ఏండ్లలోపు ప్రతిఒక్కరూ బాలలేనని ఐక్యరాజ్య సమితి ప్రతిపాదించిందని, జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, భాగస్వామ్యపు హక్కు, అభివృద్ధి చెందే హక్కుల గురించి వివరించారు. సమాజం, కుటుంబం, తల్లిదండ్రులు, పాఠశాలలో అందరిచేత రక్షించబడే హక్కు ఉందని, వారందరూ పిల్లల అభివృద్ధికి తోడ్పడే వారై ఉండాలని సూచించారు. అదేవిధంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. బాలలకు ఏమైనా సమస్యలు వస్తే చైల్డ్ హెల్ప్ నెంబర్‌కు సమాచారమివ్వాలని సూచించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త నరేందర్, పాఠశాల ప్రిన్సిపాల్ బెన్ని జోసఫ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఘనంగా లక్షదీపార్చన

బిజినపల్లి, నవంబర్ 21: మండలంలోని పాలెం అలివేలుమంగ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శివాలయం వద్ద సోమవారం రాత్రి కార్తీకదీపం నిర్వహించారు. కార్తీక మాస సందర్భంగా శివుడికి ఇష్టమైన సోమవారం రోజు ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని అర్చకుల వేదమంత్రాలు నిర్వహించారు.

ఎన్నికల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

- తెలంగాణ ఎన్నికల అధికారి వికాస్‌రాజ్
- హోమ్ ఓటింగ్‌పై వీడియో కాన్ఫరెన్స్

వనపర్తి, నవంబర్ 21: నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అధికారులను వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. మంగళవారం తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ హైదరాబాద్ నుంచి కలెక్టర్ సమీకృత భవనంలో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహించారు. వీసీకి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హోమ్ ఓటింగ్‌కు సంబంధించి అభ్యర్థులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని, అదేవిధంగా హోమ్ ఓటింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించిన రోజువారీ నివేదికను నిర్ణీత ప్రొఫార్మాలో పంపించాలని సూచించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల రోజున పట్టణ ప్రాంతంలో వందశాతం ఇన్‌సైడ్ వెబ్ కాస్టింగ్ చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో బయటి వైపు సైతం వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన ఓటర్లకు సంబంధించి ఎపిక్ కార్డులు ముద్రించి వందశాతం పంపిణీ పూర్తి చేయాలన్నారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ మాట్లాడుతూ.. జిల్లా 437 మంది హోమ్ ఓటింగ్ ఓటర్లను గుర్తించి మంగళవారం నుంచి ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం నిర్వహించిన హోమ్ ఓటింగ్‌పై పూర్తి సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. కాన్ఫరెన్స్‌లో రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు, ఆర్డీవో పద్మావతి, ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రధాన అధికారి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి తేజస్‌నందలాల్‌పవార్

హోమ్ ఓటింగ్ ప్రక్రియను పూర్తిచేయాలి

వనపర్తి, నవంబర్ 21: వృద్ధులు,దివ్యాంగుల కోసం ఇంటి వద్దకే ఓటుకోసం ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రక్రియను నిర్ధేశించిన సమయంలో పూర్తిచేయాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు.మంగళవారం ఐడీవోసీలోని ప్రజావాణి హాల్‌లో హోమ్ ఓటింగ్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హోమ్ ఓటింగ్ నిర్వహించే అధికారులు, సిబ్బంది ఆధికారికంగా హోమ్ ఓటర్ల జాబితా, ఎలక్షన్ మెటీరియల్‌ను సరిచూసుకొని వెళ్లాలని సూచించారు. ఓటింగ్‌లో చేయకూడనవి, చేయాల్సిన నిబంధనల గురించి వివరించారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియలో నిబంధనల గురించి వివరించారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియలో నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. 437మంది ఓటర్లకుగాను ఎనిమిది రూట్లలో ఎనిమిది బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం రూట్లవారీగా ఎన్నికల సిబ్బంది వారి వాహనాల్లో హోమ్ ఓటింగ్‌కు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో వనపర్తి రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు, నోడల్ అధికారులు వెంకటరమణ,సురేశ్, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్ రూట్లకు వెళ్తున్న వాహనాలను ప్రారంభిస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

143మంది హోమ్ ఓటింగ్

వనపర్తి, నవంబర్ 21: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వనపర్తి నియోజకవర్గంలో ఫారం 12-డీ ద్వారా ఇంటి వద్ద ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న 437మంది ఓటర్లలో మంగళవారం 143మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. నవంబర్ 21, 22 తేదీల్లో రెండు రోజులపాటు ఇంటివద్దకే ఓటు వినియోగించుకొనేందుకు రూట్ మ్యాప్ తయారు చేయగా, ఒక్కరోజే 143 మంది తమ ఓటుహక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఇంటి వద్దే ఉపయోగించుకున్నట్లు తెలిపారు. ఎన్నికల అధికారుల ప్రణాళిక ప్రకారం మంగళవారం 226 మందికి హోమ్ ఓటింగ్ నిర్వహించేందుకు రూట్ మ్యాప్ తయారు చేసుకోగా.. మొదటి రోజు కేవలం 143మందికి ఓటింగ్ జరిగిందన్నారు. మిగిలిపోయిన ఓటర్లకు ఈనెల 23వ తేదీన హోమ్ ఓటింగ్‌కు అవకాశం కల్పిస్తామన్నారు. షెడ్యూల్ ప్రకారం బుధవారం జరగాల్సిన హోమ్ ఓటింగ్ రూట్ మ్యాప్ ప్రకారం హోమ్ ఓటింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఓటర్లకు ముందస్తు సమాచారం చేరావేయాలన్నారు. అలాగే ఈరోజు జరిగిన ఓటింగ్‌లో 52మంది 80ఏండ్లు పైబడినవారు కాగా, 91మంది దివ్యాంగులు తమ ఓటును వినియోగించుకున్నట్లు తెలిపారు.

కార్తీకమాసం.. భక్తజనశో భితం

శ్రీశైలం, నవంబర్ 21: శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దేవస్థానంలో లోక క్షేమాన్ని కాంక్షిస్తూ పరివార దేవుళ్లకు వార పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఆలయ ప్రాంగణంలో కొలువైఉన్న కుమారస్వామికి మంగళవారం ఉదయం షోడషోపచార పూజాది క్రతువులు చేశారు. సాయంత్రం క్షేత్రపాలకుడైన బయలు వీరభద్ర స్వామికి ప్రదోషకాలంలో అభిషేకార్చనలు జరిపించారు. ఆరుబయట ఆలయంలో భక్తులకు దర్శనమిచ్చే స్వామికి ఉదక స్నానం చేయించి విశేష పుష్పార్చన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం సంధ్యా సమయంలో నందిమండపం వద్ద కొలువైన శనగలబసవన్నకు ప్రత్యేక క్రతువులు నిర్వహించారు. ప్రజలు సుఖసంతోషాలతో బాసిల్లాలని అర్చకపండితులు మహా సంకల్పాన్ని పఠించి పంచామృతాలు ఫలోదకాలతోపాటు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం చేశారు. అనంతరం నందీశ్వరుడిపై స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అధిష్టించి అష్టోత్తరశతనామ పూజలు జరిపి నూతన వస్త్రాన్ని సమర్పించి నానబెట్టిన శనగలు నైవేద్యంగా సమర్పించారు. అదేవిధంగా క్షేత్రపాలకుడు బయలు వీరభద్ర స్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చారు. కార్తీకమాస తొలిసోమవారం రాత్రి వరకు క్షేత్రానికి చేరుకున్న యాత్రికులతో పుర వీధులు కిటకిటలాడాయి. వరుస సెలవుదినాలతోపాటు సోమవారం కూడా గర్భాలయ స్పర్శ దర్శనాలు లేకపోవడంతో మంగళవారం తెల్లవారుజాము నుంచే క్యూలైన్లలో అధిక సంఖ్యలో భక్తులు వేచి ఉండి స్వామివారి స్పర్శ దర్శనం చేసుకున్నారు. పలు ఆర్జిత సేవల్లో భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్ల దర్శనాలు చేసుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు.

స్వామి, అమ్మవార్ల దర్శనానికి వెళ్తున్న భక్తులు

శనగల బసవన్నకు హారతులిస్తున్న అర్చకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు / పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.

NT-314452

PLOT FOR SALE

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.

NT-314453

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified

4 lines Advt

Rs. 200/-

Only (B/W)

Additional Line

50/- Only

For Advertisement Enquiry

Please Contact...

9182777641

9182777654

9182777794